నేటి కందం- నేటికి అందం

పావనమగు సీమయగు-ప
లావనులో దొరికినట్టి రమ్యోన్నతమౌ
లావో జూజూ ముత్యము
భావింపగ పెద్దదగు ప్రపంచము లోనన్ !!

(7-5-1934 ప్రపంచంలోని అతిపెద్ద వజ్రం దొరికిన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటినిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

బంధాలు ఆర్థికమై
ప్రబలుతుండే గాయమై
ఆత్మీయత ప్రేమలన్ని
అందకుండా మాయమై
వినిమయ విపణిలో
విలువలన్ని సరుకులే
వెంటపడి పరుగెత్తితే
విషాదాల ఉరుకులే



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ బుధవారం 7-5-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:218 పేజీలు:6 వెల: రూ.1/-


# తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా..

హైదరాబాద్ మే 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగుతుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు.

# నార్మ్, ఇంపాక్ట్ హబ్ మధ్య కీలక ఒప్పందం



హైదరాబాద్, మే 6:నార్మ్(నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్), హైదరాబాద్‌లోని ఇంపాక్ట్ హబ్ మధ్య అవగామన ఒప్పందం కుదిరింది. వివిధ వ్యవసాయ-పర్యావరణ వ్యవస్థల్లో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడంపై దృష్టి సారించే వ్యూహాత్మక భాగస్వామ్యం జరిగింది. ఈ ఒప్పందంపై నార్మ్ జాయింట్ డైరెక్టర్ గోపాల్ లాల్, ఇంపాక్ట్ హబ్ సహ వ్యవస్థాపకులు డాక్టర్ రె.నాట్.ఎన్.సల్లగుండాల సంతకం చేశారు.

సామర్థ్య నిర్మాణం, ప్రభావవంతమైన వ్యవసాయ పరిష్కారాలతో పాటు ఈ భాగస్వామ్యం మరింత స్థిరమైన, సమ్మిళిత భవిష్యత్తుకు దోహదపడే మెరుగైన వ్యాపారాల అభివృద్ధిని ప్రారంభించడానికి ప్రయత్నిస్తుందని వారు తెలిపారు. వ్యవసాయ-స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో పరిశోధన, ఆవిష్కరణ, వ్యవస్థాపక వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. ప్రభావవంతమైన వెంచర్లకు మద్దతు ఇవ్వడానికి రెండు సంస్థల లక్ష్యాలను బలోపేతం చేస్తుందని భావిస్తున్నామన్నారు. వ్యవసాయ-స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో పరిశోధన, ఆవిష్కరణ, వ్యవస్థాపక వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందని భావిస్తున్నారు, ప్రభావవంతమైన వెంచర్లకు మద్దతు ఇవ్వడానికి రెండు సంస్థల లక్ష్యాలను బలోపేతం చేస్తుందని చెప్పారు.

ఇంపాక్ట్ హబ్ హైదరాబాద్ అనేది సానుకూల సామాజిక, పర్యావరణ మార్పులను పెంపొందించడానికి అంకితమైన డైనమిక్ ఆవిష్కరణ, వ్యవస్థాపకత పర్యావరణ వ్యవస్థ. ఇది స్టార్టప్‌లు వారి సామాజిక ప్రభావాన్ని ముమ్మరం చేయడంలో సహాయపడటానికి రూపొందించిన లీనమయ్యే కార్యక్రమాలను అందిస్తుంది. 70 దేశాలకు పైగా విస్తరించి ఉన్న గ్లోబల్ ఇంపాక్ట్ హబ్ నెట్‌వర్క్‌లో భాగంగా, ఇది స్థిరత్వం మరియు ప్రభావం ఆధారిత వెంచర్‌లకు కట్టుబడి ఉన్న వ్యవస్థాపకులు, స్టార్టప్‌లు, సంస్థలకు సహకార స్థలంగా పనిచేస్తుందని తెలిపారు.

# దేశవ్యాప్తంగా 259 ప్రదేశాలల్లో యుద్ధ సన్నద్ధతపై మాక్ డ్రిల్

న్యూఢిల్లీ మే 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. భారత్ ఏ క్షణమైన దాడి చేయొచ్చని పాక్ లో ఆందోళన నెలకొంది. దీంతో ఇప్పటికే రెండు క్షిపణులను ప్రయోగించిన పాక్.. బెదిరింపులకు పాల్పడుతోంది. ఈ క్రమంలో మోడీ సర్కార్.. దేశంలో డిఫెన్స్ మాక్ డ్రిల్ చేపట్టేందుకు సిద్ధమైంది. రేపు(మే 7వ తేదీ బుధవారం) దేశవ్యాప్తంగా 259 ప్రదేశాలల్లో యుద్ధ సన్నద్ధతపై మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. కశ్మీర్, గుజరాత్, హరియాణా, అస్సాం రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నంలోనూ డ్రిల్స్ జరగనున్నాయి. ప్రధానంగా వైమానిక దాడుల సైరన్లు, బ్లాక్‌అవుట్‌లు వంటి పరిస్థితులు నెలకొన్నప్పుడు ఎలా స్పందించాలనే దానిపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మాక్ డ్రిల్‌లో ప్రజలు, బిజెపి నేతలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిస్తూ ఆ పార్టీ సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేసింది. కాగా, 1971 తర్వాత దేశంలో తొలిసారి ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నారు.

# మిసెస్ ఇండియా దివా 2025 టైటిల్‌ను గెలుచుకున్న ప్రియాంక సందూరి

హైదరాబాద్, మే 6:రాజస్థాన్‌లోని ఉదయపూర్ నగరంలో ఇటీవల జరిగిన మిసెస్ ఇండియా దివా సీజన్-6 గ్రాండ్ ఫినాలేలో హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లికి చెందిన ప్రియాంక సందూరి విజేతగా నిలిచింది. దివా బ్యూటీ పేజెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలో దేశంలోని నలుమూలల నుంచి సుమారు 3500 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఇందులో 32 మందిని ఫైనల్స్‌కు ఎంపిక చేశారు.

ఈ పోటీల్లో ఫ్యాషన్ షో, టాలెంట్ రౌండ్, నేషనల్ కాస్ట్యూమ్స్, ఇంటర్వ్యూస్ వంటి ప్రశ్నోత్తర రౌండ్స్ నిర్వహించగా.. అన్నింటిలోనూ ప్రియాంక సందూరి తమ ప్రతిభను కనబరిచారు. ముఖ్యంగా అమ్మవారి వేషధారణలో పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న గృహ హింస, వరకట్న వేధింపులపై నాటక రూపంలో ప్రదర్శించారు. లండన్‌లో స్థిరపడిన ఈమె మిసెస్ ఇండియా దివా 2025 టైటిల్‌ను గెలుచుకున్నారు.

జాతీయ టైటిల్ గెలిచిన తొలి దక్షిణ భారతీయ మహిళగా ఆమె నిలిచారు. టైటిల్ గెలుచుకున్న అనంతరం నగరానికి చేరుకున్న ప్రియాంక సందూరిని తల్లిదండ్రులు అభినందించారు.



ఈ కార్యక్రమ జడ్జిలుగా డాక్టర్ యశ్వర్ధన్ రణావత్, డాక్టర్ లోకేశ్వరి రాథోర్, రీనా తోష్నివాల్, బినీ భట్ (మిస్ ఎర్త్ 2022) వ్యవహరించారు. అతిథులుగా ఎఫ్కా పురోహిత్, బాలీవుడ్ సంగీత దర్శకుడు హర్షవర్ధన్ శ్రీవాస్తవ పాల్గొన్నారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఏకైక మహిళగా తాను పాల్గొని మిసెస్ ఇండియా దివా 2025 టైటిల్ గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ప్రియాంక చెప్పారు.

# టూరిజం ప్రమోషన్స్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు

## -మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్ మే 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టూరిజం ప్రమోషన్స్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బిఆర్ఎస్ విమర్శల్లో పసలేదని, కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..మిస్ వరల్డ్ ఈవెంట్ కు రూ. వందల కోట్లు ఖర్చు పెట్టడం లేదని, తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందని చెప్పారు.

ఫార్ములా- ఈ రేస్ ను తాము తప్పుబట్టలేదని అన్నారు. నిబంధనలు ఉల్లఘించి చేసిన చెల్లింపులనే తప్పుబట్టామని జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

# పాక్తిసాన్‌తో ఉద్రిక్తతల వేళ.. నేడు కేంద్ర కేబినెట్ కీలక సమావేశం..!

న్యూఢిల్లీ, మే 6: పహల్గాం ఉగ్రదాడి తర్వాతం భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రికత్తలు మరింత పెరిగాయి. అన్నివిధాలుగా పాక్‌ను దెబ్బకొట్టేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. త్రివిధ దళాల అధిపతులు, రక్షణ మంత్రి సహా పలువురితో ఇప్పటికే కీలక సమావేశాలు నిర్వహించారు. తాజాగా బుధవారం కేంద్ర కేబినెట్ సమావేశం కానున్నది. ఈ సమావేశంలో సరిహద్దుల్లో భద్రతతో పాటు ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై మంత్రులు చర్చించనున్నారు.

ఇప్పటికే నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ అజిత్ దోవల్ ప్రధాని నరేంద్ర మోదీతో వరుసగా భేటీ అయ్యారు. బుధవారం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేబినెట్ భేటీ కానుండడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ భేటీలో ఏం నిర్ణయం తీసుకుంటారనే చర్చ సాగుతున్నది. వాస్తవానికి, పెహల్గాం ఉగ్రదాడిని భారత్ తీవ్రంగా పరిగణించింది.

అప్పటి నుంచి పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే పాక్ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్నది. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. సార్క్ వీసా స్కీమ్‌ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

భారత్‌లో ఉన్న పాకిస్తాన్ పౌరులంతా ఆ దేశానికి వెళ్లిపోవాలని ఆదేశించిన విషయం తెలిసిందే.

అట్టారీ సరిహద్దు మూసివేత, పాక్ విమానాలకు గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ దరుణంలో పాక్ దాడులకు తెగబడవచ్చన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రధాని మోదీ దేశ భద్రత విషయంలో వరుస భేటీలు నిర్వహిస్తుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ తరుణంలో ప్రధాని అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనున్నది. భేటీలో పాకిస్తాన్ దాడులు చేస్తే ఎలా వ్యవహరించాలి.. ప్రజలు ఆందోళనకు గురవకుండా ఎలాంటి సూచనలు చేయాలి దేశంలో అత్యవసరమైన కీలకమైన కర్మాగారాలు ఎక్కడ ఉన్నాయి.. ఏదైనా ప్రమాదం వాటిల్లితే ప్రజలను తరలించేందుకు ఉన్న మార్గాలంటీ తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది.

# నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రాజెక్టుకు ఒక సంవత్సరం పూర్తి

## - జీవవైవిధ్యానికి శక్తినిచ్చే ప్రణాళిక: ఎనర్జీ ట్రాన్సిషన్




హైదరాబాద్, మే 06, (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ ఇండియాతో భాగస్వామ్యంలో, హైదరాబాద్‌లోని బహదూర్‌పురాలో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో జీవవైవిధ్య పరిరక్షణ మరియు ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రాజెక్ట్ యొక్క మొదటి ఏడాది పూర్తి చేసుకున్నది. ఈ జూ పార్క్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతుంది మరియు హైదరాబాద్‌లో అత్యధికంగా సందర్శించబడే ప్రదేశాలలో ఒకటి. ఈ ప్రాజెక్ట్ 2024 నవంబర్‌లో ప్రారంభమైంది. దీనివల్ల జూ లో పునరుత్పాదక ఇంధన మరియు శుభ్రమైన మొబిలిటీ పరిష్కారాల్లో గణనీయమైన పురోగతి సాధించబడింది. గత కొన్ని నెలలుగా, ఈ కార్యక్రమం ద్వారా జూ సిబ్బంది మరియు సందర్శకుల రవాణాకు 13 ఇఎ బైక్‌లు (పెంపక సంరక్షణ సిబ్బందికి), ఇతర సిబ్బందికి 6 ఇఎ బైక్‌లు, సందర్శకుల కోసం 6 బ్యాటరీ బగ్గీలు అందించబడ్డాయి. అలాగే పార్క్‌లో వివిధ ప్రదేశాల్లో 80 సౌర వీధి దీపాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ చర్యల ద్వారా నెహ్రూ జూలాజికల్ పార్క్ పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా నిర్వహించిన హ్యాండోవర్ కార్యక్రమంలో గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ హెడ్ మిస్టర్ పాల్ రాడన్, ఇతర ప్రాజెక్ట్ భాగస్వాములు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ సుస్థిర పరిరక్షణకు కలిగిన ప్రభావాన్ని వారంతా అభినందించారు. ఈ సందర్భంగా యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ అఖా శ్రీమతి రేఖా శ్రీనివాసన్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం జూ యొక్క కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంలో కొంతమేర జీశ్రీతీవజీటఎ ప్రభావాన్ని చూపుతోంది. నూతన పరిష్కారాల ద్వారా మేము జీవవైవిధ్య పరిరక్షణను మాత్రమే కాదు, సందర్శకుల్లో పర్యావరణ బాధ్యతను కూడా పెంపొందిస్తున్నాం" అన్నారు. గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ ఇండియా హెడ్ మిసెస్ మమత మాదిరెడ్డి మాట్లాడుతూ, "నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో పునరుత్పాదక ఇంధన, స్వచ్ఛ మొబిలిటీ పరిష్కారాలను అందించడం ద్వారా వ్యాపారాలు, సమాజాలు, మరియు భూమికి ఓ ఉజ్వల భవిష్యత్తు సాధించాలనే మా ఆశయాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది శుభ్రమైన మరియు ధృడమైన పర్యావరణానికి తీసుకెళ్లే మరో అడుగు," అన్నారు. డా. సునీల్ హిరేమత్ డైరెక్టర్, నెహ్రూ జూలాజికల్ పార్క్ మాట్లాడుతూ, ఈ ప్రోగ్రాం జూ కు వనరుల నిర్వహణ, పరిశోధన మరియు అవగాహన కార్యక్రమాలకు నిధులు స వి ా క ర ి ం చ డ ం లో సహాయపడుతుందని తెలిపారు. మరియు మధ్య ఒక అవగాహన ఒప్పందాన్ని మార్పిడి చేసుకున్నారు, తద్వారా దీర్ఘకాలిక సుస్థిరతకు బలమైన నిబద్ధతను వెల్లడించారు. ఈ కార్యక్రమ సమయంలో పాల్గొన్నవారు సౌర శక్తి వ్యవస్థలను, విద్యుత్ మొబిలిటీ సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే జూ టూర్ లో పాల్గొని సుస్థిర జూ నిర్వహణ అంశాలపై చర్చించారు. ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకుని రెండో సంవత్సరంలో, మరిన్ని ఇఎ పరిష్కారాలు (వన్యప్రాణి అంబులెన్స్, రెస్క్యూ వ్యాన్), సౌర ఫెన్సింగ్, మరియు 60-కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థను ఏర్పాటుచేయడంపై దృష్టి కేంద్రీకరించనున్నారు, తద్వారా నెహ్రూ జూలాజికల్ పార్క్ మరింత పర్యావరణ-హితమైన ప్రథమంగా నిలుస్తుంది.

# జూన్ 8, 9 తేదీల్లో చేప ప్రసాద పంపిణీ

హైదరాబాద్, మే 6:హైదరాబాద్ వేదికగా ప్రతి ఏడాది నిర్వహించే ప్రసిద్ధ ఆయుర్వేద పద్ధతిలో చేప ప్రసాదం పంపిణీకి తేదీలు ఖరారయ్యాయి. ఈసారి జూన్ 8, 9 తేదీల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరగనుంది.



శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారికి ఉపశమనం కలిగించే ఈ సంప్రదాయ చికిత్సలో పాల్గొనేందుకు లక్షలాది మంది రోగులు రావాల్సిన అవకాశముందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. దశాబ్దాలుగా చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తూ వస్తోన్న బత్తినీ కుటుంబం ఈ కార్యక్రమాన్ని సేవా భావంతో నిర్వహిస్తోంది. వారు పేర్కొన్నట్టు ఈసారి సుమారు 5 నుంచి 6 లక్షల మంది రోగులు హాజరవుతారని భావిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచీ అనేక మంది రోగులు హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

ఈ చేప ప్రసాదం విధానం ప్రత్యేకంగా ఉంటుంది. చిన్న చేపలో ఓ ఆయుర్వేద మందును ఉంచి రోగి మింగేలా చేస్తారు. దీన్ని తీసుకునే ముందు, తరువాత కొన్ని నియమాలు పాటించాల్సి ఉంటుంది. ఉదాహరణకి, మాంసాహారం మానేయడం, కొన్ని రోజులపాటు ప్రత్యేక ఆహారం తీసుకోవడం అవసరం. ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో వచ్చే రోగులకు అనుగుణంగా క్యూలైన్లు, తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సంప్రదాయ చికిత్సను కొందరు వైద్య నిపుణులు స్వీకరించకపోయినా, అనేక మంది దీన్ని ఒక ఆశాజ్యోతి లా భావిస్తున్నారు. ఆధునిక వైద్యం పనిచేయని సందర్భాల్లో అలాంటి ప్రత్యామ్నాయ చికిత్సల వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రతి ఏడాది జరిగే ఈ కార్యక్రమం బత్తినీ కుటుంబం అందించే నిస్వార్థ సేవకు ప్రతీకగా మారింది. ఈసారి కూడా ప్రభుత్వ సహకారంతో మరింత విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నారు.

వంశపారంపర్యంగా కూడా వచ్చే ఛాన్సుఇటీవల ఆస్తమా వ్యాధి చాలా మందిని వేధిస్తోంది. మనం గమనిస్తే పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ముఖ్యంగా ప్రస్తుత జీవన శైలి, పెరుగుతున్న వాయు కాలుష్యం, పట్టణ జీవితం వంటి అంశాలు ఆస్తమా కేసులు పెరగడానికి ముఖ్య కారణాలు అవుతున్నాయి. ఇది ఊపిరితిత్తుల్లో తలెత్తే ఇబ్బంది. ఆస్తమా ఉన్నప్పుడు శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది, ఛాతి బిగుసుకుపోతుంది, దానితోపాటు దగ్గు, తుమ్ములు, జలుబు వంటి లక్షణాలు కనిపిస్తాయి. చలి కాలంలో అయితే దీనివల్ల బాగా ఇబ్బంది పడతారు. ఈ వ్యాధి వంశపారంపర్యంగా కూడా వచ్చే ఛాన్సుంది. పిల్లలలో చిన్నతనంలోనే మొదలై, సరైన చికిత్స లేకుండా ఉంటే, పెద్దయ్యాకా కూడా అదే సమస్య కొనసాగే ప్రమాదం ఉంటుంది. కొందరిలో వయసు పెరిగేకొద్దీ సర్దిపోతుంది కానీ అందరిలో అలానే జరగనిది. ఆస్తమా రావడానికి కారణాలు చాలా ఉంటాయి. పొగ, దుమ్ము, వాసనలతో నిండిన పరిస్థితులు, చల్లని ఆహారం, ఫ్రిజ్ వాటర్, బాడీ స్ప్రేలు, దోమల కొయ్యిల్స్, ఫ్లవర్స్ పుప్పొడి వాసనలు, పెంపుడు జంతువుల జుట్టు వంటివి దీనికి దోహదం చేస్తాయి. కొన్ని మందులు, తినే పదార్థాలు కూడా అలెర్జీకి కారణమవుతూ ఈ సమస్యను మరింత పెంచుతాయి. ఇది ఒక దీర్ఘకాలిక వ్యాధి. అందుకే క్రమం తప్పకుండా మందులు వాడడం చాలా అవసరం. ఆయాసం లేదంటే మందులు మానేయడం చాలా పొరపాటు. ఎందుకంటే లోపల శ్వాసనాళాల్లో నెమ్మదిగా మార్పులు వచ్చి శాశ్వతంగా మిగిలిపోతాయి. ఆ మార్పులు తర్వాత శ్వాస సమస్యలను మరింత బిగింతగా మార్చేస్తాయి. అందుకే వైద్యుడు చెప్పిన విధంగా మందులు వాడుతూ ఉండాలి. ఆస్తమా ఉన్న పిల్లలు కూడా మిగిలిన పిల్లల మాదిరిగానే సాధారణ జీవితాన్ని గడపవచ్చు. పెరుగుదలలోనూ తేడా ఉండదు. ఈ వ్యాధిని జాగ్రత్తగా నియంత్రిస్తే, వారిలో ఆత్మవిశ్వాసం తగ్గకుండా, ఆరోగ్యంగా ఉండగలగుతారు. ఇంకా చాలా మందికి ఓ అపోహ ఉంది. చేప మందు వాడితే ఆస్తమా పోతుందన్న భావన. కానీ దీన్ని మరియు వైద్యులు ఖండిస్తున్నారు. శాస్త్రీయంగా చూస్తే, చేప మందుతో ఆస్తమా తగ్గుతుందన్న ఎటువంటి ఆధారాలు లేవు. కొంతమందిలో దానికి ప్రతికూల ప్రభావాలే ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అటువంటి మార్గాల వైపు వెళ్లడం అంత మంచిది కాదు. ఆస్తమా ఉన్నవాళ్లు వ్యాయామం మానేయడం కాదు, మరింత చేస్తే మంచిదే. శరీరంలో రక్త ప్రసరణ బాగుంటే, ఊపిరితిత్తులకు ఎక్కువ ఆక్సిజన్ అందుతుంది. ఇలా ఉండటం వల్ల ఆస్తమా ఎటాక్స్ తగ్గుతాయి. అదే విధంగా యోగా, ప్రాణాయామం వంటి శ్వాస వ్యాయామాలు శరీరానికి ఎంతో ఉపయోగపడతాయి. వీటివల్ల శ్వాసను నియంత్రించే శక్తి పెరుగుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. ఇంకో ముఖ్యమైన విషయం, ఆస్తమాకు స్పెసిఫిక్‌గా ఎటువంటి వ్యాక్సిన్ లేదు. కానీ ఫ్లూ వచ్చినప్పుడు ఆస్తమా ఎక్కువగా అవుతుంది కాబట్టి ఫ్లూ వ్యాక్సిన్ వేయించడం వల్ల కొంత ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల విషయంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇవి అన్ని చూస్తే, ఆస్తమా అనేది పూర్తిగా పోతుంది అనే చెప్పడం కష్టం. కానీ దాన్ని పూర్తిగా నియంత్రించడం మాత్రం సాధ్యమే. ఇందుకోసం ముందుగానే లక్షణాలు గుర్తించి, వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ, జీవనశైలిలో మార్పులు తీసుకురావడం చాలా అవసరం.

# వెంగన్నపాలెం పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

హైదరాబాద్, మే 6:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని వెంగన్నపాలెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్థానిక అధికారులతో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రజా అవసరాలకు అణుగునంగా పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. జూలురుపాడు మండల అభివృద్ధికి కోట్లాది రూపాయాలు తీసుకువచ్చినట్లు, సీతారామ జలాలు వైరా రిజర్వాయర్‌కు కలిపి వైరా నియోజకవర్గంలోని రైతులకి సాగునీరు, ప్రజలకి తాగునీటి అవసరాలు తీర్చినట్లు చెప్పారు. రూ.20 లక్షల వ్యయంతో ఙూఆఈ నిధుల నుండి నూతన భవన నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. మూడు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజా అవసరాలకు అందుబాటులోనికి తీసుకురావాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

జూలురుపాడు మండల ప్రజల అవసరాలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో పబ్లిక్ టాయిలెట్, బస్ సెల్టర్ నిర్మాణం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ స్వాతి బిందు, ఎండీఓ కరుణాకర్ రెడ్డి, ఎంపీఓ తులశిరాం, పీఆర్ డీఈ, ఏఈ నాగేందర్, కార్తీక్, ఐటీడీఏ డీఈ, ఏఈ మధుకర్, యశ్వంత్, సీఐ, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, రవి, పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్, జిల్లా నాయకులు లేళ్ల వెంకట్‌రెడ్డి, రోకటి సురేశ్, మధుసూదన్ రావు, ఆర్కే నాయుడు, నున్నా రంగారావు, నర్వనేని పుల్లారావు, యల్లంకి నాగేశ్వరావు, వెల్పుల నర్సింహరావు, రామిశెట్టి నాగేశ్వరావు, నున్న క్రిష్ణయ్య, ధారవత్ రాంబాబు, గుగులోత్ బాలాజీ, ఆలోత్ రఘు, మెంతుల క్రిష్ణ, పోతురాజు నాగరాజు, సీపీఐ నాయకులు నాగులు మీరా, సీపీఐ (ఎంఎల్) ధర్మా, క్రిష్ణ, గోపాల్‌రావు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు జరిపిస్తే చట్టపరంగా చర్యలు : సీడీపీవో శ్రీలక్ష్మి

హైదరాబాద్, మే 6:బాల్యవి వాహాలు జరిపిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తాండూరు సీడీపీవో శ్రీలక్ష్మి హెచ్చరించారు. బాలికలకు 18 ఏండ్లు నిండకముందే వివాహం జరిపిస్తే తల్లిదండ్రులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మగవారికి 21 ఏండ్లు నిండి ఉండాలని తెలిపారు. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ వివాహాలకు సహకరించే వారిపై కూడా చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. తాండూరు ప్రాజెక్టు పరిధిలో 9 బాల్యవివాహాలను అడ్డుకుని, వారిపై కేసు పెట్టామన్నారు. బాల్యవివాహాలు జరిపిస్తే వారికి రెండు సంత్సరాలు జైలు శిక్షతోపాటు లక్ష రూపాయాల జరిమానా విధిస్తారని హెచ్చరించారు. ఎవరైన బాల్యవివాహాలు జరిస్తే టోల్ ఫ్రీ నెంబరు 1098, 181, 100కి కాల్ చేయాలని సూచించారు.

# దేహ దారుఢ్యంతోనే మానసిక వికాసం

**(07 మే "ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం" సందర్భంగా)**

మెదడు చురుకుగా పని చేయడానికి శారీరక ఆరోగ్యమే పునాది. శారీరక ఆరోగ్య సిద్ధికి ఏకైక మార్గం మైదాన క్రీడలు లేదా అథ్లెటిక్స్ క్రీడలు మాత్రమే అని తెలుసుకోవాలి. అందువల్లనే "సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ" అనే నినాదం వింటున్నాం. పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్యార్థినీవిద్యార్థులు, యువత దృష్టిని క్రీడల వైపు ఆకర్షించడంతో పాటు అత్యున్నత ప్రతిభ కనబర్చిన అథ్లెట్లను సన్మానించడం, అథ్లెటిక్ పోటీలు నిర్వహించడం, అవగాహన పర్చడం లాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఏటా 07 మే రోజున "ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. 1996లో ఇంటర్నేషనల్ అమాచూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ ప్రారంభించిన ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా పిల్లలు, యువతను క్రీడామైదానాల వైపు ఆకర్షించడమే ప్రధాన ధ్యేయంగా నేటికీ కొనసాగుతున్నది.

అథ్లెటిక్స్ అందించే ప్రయోజనాలు:

చురుకైన మెదడుతో విద్యలో ఉన్నతి, మైదాన క్రీడలతో శారీరక ఆరోగ్యం కలుగుతుందని తెలుసుకొని నేటి పిల్లలు, యువత విద్య–అథ్లెటిక్స్‌ను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన రేపటి పౌరులుగా నిలబడతారు. అథ్లటిక్స్ క్రీడల్లో పరుగు, నడక, ఎగరడం, దునకడం, విసరడం, ఈదడం ఆధారిత పలు క్రీడలు వస్తాయి. అథ్లెటిక్స్‌లో పాల్గొనే పిల్లలు, యువ క్రీడాకారులకు దేహదారుఢ్యం, శారీరక చురుకుదనం, శరీర అవయవాల సమన్వయం, జట్టు స్ఫూర్తి, టీమ్ స్పిరిట్, గెలుపోటములను సమానంగా తీసుకునే తత్వం, సోదరభావం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక గుర్తింపు, సోషల్ స్కిల్స్, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆత్మవిశ్వాసం పెరగడం, ధైర్యంగా జీవితాన్ని విజయం వైపు నడవడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. క్రీడలకు దేశ సరిహద్దులు, భాషాబేధాలు, జాతి మత లింగ వివక్షలు లాంటివి ఉండవు. అథ్లెటిక్స్ ఓ విశ్వ భాష. ఇవి సరిహద్దులను చెరిపేస్తాయి. అందరికీ ఏకం చేస్తాయి. ప్రపంచ శాంతికి ఊతం ఇస్తాయి. పోటీతత్వాన్ని పెంచుతాయి. నిజాయితీగా ప్రవర్తించడం, ఓటమిని నవ్వుతూ ఒప్పుకోవడం, రేపటి గెలుపుకు పట్టుదల పెంచుకోవడం క్రీడాకారులకే స్వంతం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, విపరీత పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం లాంటి అతి ముఖ్యమైన వ్యక్తిగత ఎదుగుదలకు సంబంధించిన ప్రయోజనాలు కలుగుతాయని తల్లితండ్రులు గమనించాలి.

తల్లితండ్రులు, విద్యాలయ యాజమాన్యాలకు వినతులు:

2025 ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవ శుభవేళ తల్లితండ్రులు, విద్యాలయ యాజమాన్యాలు కొన్ని కఠిన నిర్ణయాలను తీసుకొని అమలుకు నడుం బిగిద్దాం. నేటి అత్యాధునిక డిజిటల్ ఏఐ యుగపు పిల్లలు, యువత అంతా కలిసి ఐక్యతతో మార్కులు, ర్యాంకులు, వీడియో గేమ్స్, స్మార్ట్‌ఫోన్ మాధ్యమాల వెంట పరుగెత్తుతూనే ఉన్నారు. అమ్మానాన్నలతోనే మాట్లాడే కాసింత సమయం దొరకనంత బిజీగా ఉన్న పిల్లలకు మైదాన క్రీడల గూర్చి ఆలోచించే క్షణం తీరిక దొరకడం లేదు. ప్రేమగా అయ్యవ్వ వడ్డించిన భోజనాన్ని కడుపు నిండా తినడం, ఫ్యాన్ల కింద కాలం గడపడం, శారీరక కదలికలకు ఆస్కారం ఇవ్వకపోవడం, స్థూలకాయులుగా కుటుంబాలకు, దేశానికి భారం కావడం జరుగుతోంది. మన పిల్లలు మైదాన క్రీడల్లో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహిద్దాం. విద్యాలయాల్లో క్రీడా మైదానాలు పిల్లలతో కలకలలాడాలి. సరైన మైదానాలు లేని పాఠశాలలకు అనుమతులు ఇవ్వకూడదు. పాఠ్య ప్రణాళికలో క్రీడలకు ప్రాధాన్యం పెంచాలి. తూతూ మంత్రంగా కొన్ని యాజమాన్యాలు పిఈటిలను నియమించి చేతులు దులుపుకుంటూ, వారిని ఇతర విధులకు వాడుకోవడం ఆక్షేపణీయం.

ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా క్రీడా పోటీలు, అథ్లెట్లను సన్మానించడం, మాలథాన్స్, ర్యాలీలు, ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమ ప్రచారాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. శరీర కదలికలే రేపటి ఆరోగ్య గుళికలు. క్రీడలకు దూరమైంతే బరువెక్కి దేశానికే భారం అవుతాం. కాలంతో పాటు వేగంగా కదులుదాం, అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా ఛేదిద్దాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఉగ్రవాదం..దానిని సమర్థిస్తున్న దేశాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడాలని పిలుపు

న్యూఢిల్లీ, మే 6:న్యూఢిల్లీలోని మానెక్‌షా సెంటర్లో జపాన్ రక్షణ మంత్రి జనరల్ నకతానితో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ రోజు (2025, మే 5) ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని రకాల ఉగ్రవాదాన్ని ఇరుపక్షాల నాయకులు ఖండించారు. ఈ అంశంలో అంతర్జాతీయ సహకారం అవసరం గురించి తెలియజేశారు.

ప్రత్యక్షంగా, పరోక్ష శక్తుల సహకారంతో భారత్‌పై సీమాంతర ఉగ్రవాద దాడులకు పాల్పడుతున్న పాకిస్థాన్ ప్రభుత్వ విధానాన్ని రక్షణ మంత్రి ఖండించారు. ఇలాంటి దాడులు స్థానికంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని ఆయన అన్నారు. ఉగ్రవాదం, దానికి సహకరిస్తున్న పాకిస్థాన్ ప్రాయోజిత కార్యకలాపాలకు వ్యతిరేకిస్తూ ఐక్యంగా నిలబడాలని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు.

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడి పట్ల జపాన్ రక్షణ మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. ఈ అంశంలో భారత్‌కు సంపూర్ణ మద్దతు అందిస్తామని తెలిపారు.

భారత్–జపాన్ మధ్య ఉన్న వ్యూహాత్మక, అంతర్జాతీయ భాగస్వామ్యానికి సంబంధించి భద్రత, రక్షణకు చెందిన ప్రధానాంశాలపై ఇరుదేశాల మంత్రులు సమీక్షించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంతో పాటు ప్రాంతీయంగా శాంతి స్థాపనకు కృషి చేయడంలో వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. రెండు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ విన్యాసాలు, పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటున్న అంశాల్లో పెరుగుతున్న వైవిధ్యం, స్థిరత్వాన్ని ఇరువురూ స్వాగతించారు. అలాగే ఈ సంబంధాల పరిధిని, పెట్టుబడులను విస్తరించేందుకు, నౌకా వాణిజ్యంలో భారత్, జపాన్ మధ్య సహకారంలో కొత్త మార్గాలను అన్వేషించేందుకు ఇద్దరు నాయకులు అంగీకరించారు.

ట్యాంక్ ఇంజిన్లు, ఏరో ఇంజిన్లు సహా కొత్త రంగాల్లో జపాన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకొనేలా భారతీయ రక్షణ పరిశ్రమ సామర్థ్యాలను రక్షణ మంత్రి వివరించారు. నిర్వహణ, మరమ్మత్తు, తనిఖీ కార్యకలాపాల్లో సామర్థ్యాల గురించి ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఆటోమేషన్, కృత్రిమ మేధ వంటి ప్రత్యేకమైన రంగాల్లో భాగస్వామ్యాన్ని అన్వేషించడంతో సహా పారిశ్రామిక సహకారాన్ని పెంపొందించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. సైబర్, స్పేస్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో సహకారాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఇద్దరు మంత్రులు నిర్ణయించారు.

భారత్, జపాన్ దేశాలు దీర్ఘకాలంగా స్నేహసంబంధాలను కొనసాగిస్తున్నాయి. ఇవి 2014లో ప్రత్యేక, వ్యూహాత్మక, అంతర్జాతీయ భాగస్వామ్యంగా హోదాకు ఎదిగినప్పటి నుంచి మరింత వేగం పుంజుకున్నాయి. ద్వైపాక్షిక రక్షణ సంబంధాలను మరింత విస్తరించాలనే బలమైన అంకితభావాన్ని ప్రదర్శిస్తూ.. ఇరుపక్షాలు చర్చను ముగించాయి.

అంతకు ముందు జపాన్ రక్షణ మంత్రి జాతీయ యుద్ధ స్మారకం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అమరవీరులకు నివాళి అర్పించారు. ద్వైపాక్షిక చర్చల ప్రారంభానికి ముందు మానెక్‌షా సెంటర్ వద్ద త్రివిధ దళాలు ఆయనకు గౌరవ వందనంతో స్వాగతం పలికాయి.

# కాటారంలో ప్రతీకారం.. మహిళపై గొడ్డలితో యువకుడి దాడి

అమరావతి, మే 6: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం హైటెక్ పోలీస్ స్టేషన్ సమీపంలో దారుణం చోటుచేసుకుంది. ఐదు గుంటల భూమి కోసం హత్యకు గురైన వ్యక్తి కుమారుడు మరుపాక అంజి నిందితురాలైన లచ్చక్కపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన మంగళవారం పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగింది. కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన మారుపాక లచ్చక్క (42) అనే మహిళ మారుపాక సారయ్యను హత్య చేసిన కేసులో అరెస్ట్ కాగా, గత కొన్ని రోజుల క్రితం కండిషన్ బెయిల్ పై విడుదలైంది.

ప్రతి మంగళవారం కాటారం పోలీస్ స్టేషన్ కు వచ్చి హాజరు కావాల్సి ఉండగా, మంగళవారం పోలీస్ స్టేషన్ కి వచ్చింది. తన తండ్రి సారయ్యను గత సంవత్సరం డిసెంబర్ 14న దేవరాంపల్లి గ్రామంలో లచ్చక్క మరో ముగ్గురుతో కలిసి దారణంగా హత్య చేశారు. దానికి ప్రతీకారంగా అంజి పగ తీర్చుకునేందుకు పథకం ప్రకారం రప్పించి పోలీస్ స్టేషన్ ముందే చంపి లొంగి పోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. లచ్చక్క పై దాడి చేస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు అడ్డగించి ఆపడంతో గాయాలతో బయటపడినట్లు తెలుస్తోంది. లచ్చక పరిస్థితి విషమంగా ఉండడంతో భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నక్కపల్లిలో మినీ హాకీ గ్రౌండ్‌ను ప్రారంభించిన హోంమంత్రి అనిత



అమరావతి, మే 6: నక్కపల్లి ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హాకీ మిని గ్రౌండ్‌ను హోంమంత్రి వంగలపూడి అనిత మంగళవారం ప్రారంభించారు. ఆస్ట్రోటర్ఫ్‌తో రూ.1.6 కోట్ల వ్యయంతో మైదానం నిర్మించబడింది. ఈ సందర్భంగా మంత్రి అనిత, హాకీ లెజెండ్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మైదానంలో క్రీడాకారులతో కలిసి హాకీ ఆడారు. మంత్రి అనిత మాట్లాడుతూ హాకీ గ్రౌండ్‌లో వాటర్, కరెంట్ సమస్యలను తక్షణమే పరిష్కరించామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసిన కోచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ విభాగంలో పనిచేస్తూనే క్రీడాకారులను తయారు చేస్తున్న సూరిబాబు స్ఫూర్తిదాయకమని అభినందించారు. నక్కపల్లిలో హాకీ కోర్టు ఏర్పాటు చాలా సంతోషకరమని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులు మానసికంగా, శారీరకంగా, ధృఢంగా ఉంటారని, సమస్యలతో ధైర్యంగా ఎదుర్కోగల శక్తి వారి వద్ద ఉంటుందని చెప్పారు.

తల్లిదండ్రులు ఆవిధంగా పిల్లలను తీర్చిదిద్దాలని ఆమె అన్నారు. నక్కపల్లికి చెందిన 30మంది క్రీడాకారులు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో నక్కపల్లి 'హాకీ నక్కపల్లి'గా పేరు తెచ్చుకోవచ్చనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉప్మాక సర్పంచ్ చిన్న ఆత్మశాంతికి మంత్రి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే, పాయకరావుపేటలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం చొరవతో నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్ కూడా రాబోతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత హాకీ కోచ్‌లను సత్కరించారు.

# ఎన్ఈఈటీ పరీక్షకు ముఖ గుర్తింపు ప్రయోగాత్మక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన యూఐడీఏఐ

న్యూఢిల్లీ, మే 6:'జాతీయ అర్హత–ప్రవేశ పరీక్ష (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్.. ఎన్ఈఈటీ యూజీ) 2025'ను నిర్వహించే కాలంలో అభ్యర్థుల ముఖ గుర్తింపు పద్ధతిని ఉపయోగించే అంశంపై నిర్ధారణ కసరత్తును భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) విజయవంతంగా పూర్తి చేసింది.

ఈ కార్యక్రమాన్ని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ), నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ల సహకారంతో చేపట్టారు. ఇది ఆధునిక బయోమెట్రిక్ టెక్నాలజీని ఉపయోగించి పరీక్ష నిర్వహణ పరంగా తీసుకోవాల్సిన భద్రతను మరింత కట్టుదిట్టం చేయడంతోపాటు, అభ్యర్థి ధ్రువీకరణనూ విజయవంతంగా పరీక్షించారు.

మన దేశంలో అన్నింటి కన్నా పెద్ద ప్రవేశ పరీక్షల్లో ఒకటైన నీట్ పరీక్ష రాసే అభ్యర్థుల గుర్తింపును సరిచూసే సాధనంగా ఆధార్–ఆధారిత ముఖ ప్రమాణీకరణ ఎంతవరకు సాధ్యం, ఎంత ప్రభావశీలంగా ఉంటుందన్న అంశాల్ని మదింపు చేయడమే ఈ కసరత్తు ఉద్దేశం.

ఈ నిర్ధారణ కసరత్తు క్రమంలో.. ఢిల్లీలో ఎంపిక చేసిన 'నీట్' కేంద్రాల్లో ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపును ఉపయోగించారు. దీనిని ఎన్ఐసీకి చెందిన డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు ఎన్‌టీఏకు చెందిన పరీక్ష ప్రోటోకాల్స్‌తో కలిపి ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పరీక్షించారు.

ఆధార్‌తో ముడిపెట్టిన బయోమెట్రిక్ సమాచారాన్ని ఉపయోగించుకొంటూ, ముఖ ప్రమాణీకరణను వాస్తవిక సమయంలో (రియల్–టైమ్) పూర్తి చేశారు. దీంతో ప్రక్రియ సంపర్క రహితంగానూ (కాంటాక్ట్ లెస్), మరింత సువ్యవస్థితంగానూ మారింది. అభ్యర్థుల గుర్తింపును సరిచూడటంలో వచ్చిన ఫలితాలు ఉన్నత స్థాయి కచ్చితత్వాన్నీ, ప్రభావశీలత్వాన్నీ కలిగి ఉన్నాయి.

పెద్ద ఎత్తున నిర్వహించే పరీక్షల్లో గుర్తింపును సరిచూడడానికి ఒక సురక్షిత, విస్తృత, విద్యార్థి అనుకూల పరిష్కార మార్గంగా ఆధార్ ముఖ గుర్తింపునకు గల సమర్థతను కూడా ఈ కార్యక్రమం తెలియజెప్పింది. రాబోయే కాలంలో దీనిని ఉపయోగించడానికి ఉన్న అవకాశాలను సైతం ఇది చాటి చెప్పింది. ఇది...ప్రవేశ పరీక్షల వేళ మోసాలకు పాల్పడే వారిని దీటుగా అడ్డుకోవడంలో ఇది కీలక భూమికను పోషించగలదన్నది తెలిసింది.

ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో... పారదర్శకత్వాన్నీ, భద్రతను మెరుగుపరచడానికి డిజిటల్ నవకల్పనను ఉపయోగించాలన్న ప్రభుత్వ నిబద్ధతకు ఈ సహకారపూర్వక ప్రయత్నం అద్దం పడుతోంది.

# సీఎస్ఐఆర్- జమ్మూ ఐఐఐఎం మార్గనిర్దేశం చేసిన సోలార్ మెక్ ఇంజిన్‌కు ఆనర్స్ గ్రాడ్యూ- 2025 స్కాలర్ షిప్ పురస్కారాల్లో అగ్రస్థానం

న్యూఢిల్లీ, మే 6:భారతీయ విద్యార్థి ఆవిష్కరణల్లో ఇదో కీలక విజయం. డల్హౌసీ పబ్లిక్ స్కూలుకు చెందిన 12వ తరగతి విద్యార్థి జప్‌తేగ్ సింగ్ బామ్రా– సోలార్ మెక్ ఇంజిన్ అనే అద్భుతమైన ఆవిష్కరణకుగాను ప్రతిష్మాత్మక 'బిల్డ్ ఎ బెటర్ ఫ్యూచర్' పురస్కారాన్ని పొంది, ప్రతిష్మాత్మక ఆనర్స్‌గ్రాడ్యూ–2025 స్కాలర్‌షిప్ గెలుచుకున్నాడు.

జిజ్ఞాస హ్యాకథాన్ కార్యక్రమం కింద జమ్మూలోని సీఎస్ఐఆర్– భారత సమీకృత ఔషధ సంస్థ (ఐఐఐఎం) శాస్త్రవేత్త డాక్టర్ నసీర్ ఉల్ రషీద్ ఈ విద్యార్థికి మార్గ నిర్దేశకత్వం వహించారు. ప్రపంచవ్యాప్తంగా వేలాదిగా పాల్గొన్న అభ్యర్థుల్లో నుంచి ఎంపిక చేసిన అయిదుగురు విజేతల్లో ఒకరిగా జప్‌తేగ్ నిలిచారు. అమెరికాలో అండర్ గ్రాడ్యుయేట్ విద్య కోసం 10,000 డాలర్ల స్కాలర్‌షిప్‌తోపాటు తన ఆవిష్కరణను మరింత అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్లడం కోసం అదనంగా 5,000 డాలర్ల ఆర్థిక సహాయాన్ని కూడా పొందాడు. ఈ ఏడాది విజేతల్లో ఆయన ప్రాజెక్టు టాప్ టెక్నాలజీగా గుర్తింపు పొందడం గమనార్హం.

విద్యార్థుల నేతృత్వంలో సుస్థిర, ఆవిష్కరణాత్మక ప్రాజెక్టులకు చేయూతనిచ్చే అమెరికా కేంద్రంగా పనిచేసే లాభాపేక్ష లేని సంస్థ ఆనర్స్ గ్రాడ్యుయేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆనర్స్ గ్రాడ్యూ స్కాలర్‌షిప్ అత్యంత పోటీతో కూడుకున్నది. ఏటా ప్రపంచవ్యాప్తంగా అయిదు అవార్డులను మాత్రమే అందిస్తుంది. 2012లో ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి భారత్ తరఫున ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన తొలి, ఏకైక విద్యార్థి జప్‌తేగ్ కావడం విశేషం. ఇది దేశానికి గర్వకారణమైన క్షణం.

జమ్మూలోని సీఎస్ఐఆర్– ఐఐఐఎంలో ఫిబ్రవరి 22–23 తేదీల్లో జరిగిన జాతీయ స్టార్టప్ ఉత్సవంలో.. ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి, సీఎస్ఐఆర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జితేంద్ర సింగ్ ఎదుట జప్‌తేగ్ తన సోలార్ మెక్ ఇంజిన్‌ను ప్రదర్శించారు. 2015లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించి, డాక్టర్ సింగ్ నేతృత్వం వహించిన 'స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా' కార్యక్రమం ద్వారా దేశంలో క్షేత్రస్థాయి ఆవిష్కరణలకు పెరుగుతున్న ఆదరణను ఈ ఉత్సవం చాటిచెప్పింది.

గతంలో 2024 సీఎస్ఐఆర్ జిజ్ఞాస హ్యాకథాన్‌ను గెలుచుకున్న సోలార్ మెక్ ఇంజిన్ కేంద్రీకృత ఉష్ణం–శక్తి (సీహెచ్‌పీ) సాంకేతికత ఆధారంగా పనిచేసే ఒక స్వతంత్ర సూర్య తాప వ్యవస్థ. ఉష్ణోగ్రత భేదాల కారణంగా, ఇది వాయు వ్యాకోచ సంకోచ ఆవృత్త సూత్రాలను ఉపయోగించి.. ఉష్ణ శక్తిని యాంత్రిక శక్తిగా మారుస్తుంది. తక్కువ నిరోధకత ఉన్న జనరేటర్ దీని ముఖ్య లక్షణం. యాంత్రిక శక్తిని నేరుగా విద్యుత్ శక్తిగా మార్చడం కోసం ఇది విద్యుదయస్కాంత ప్రేరణను ఉపయోగిస్తుంది. రివర్సిబుల్ హీట్ పంప్ సామర్థ్యంతో పనిచేయడం దీని ప్రత్యేకత. ఇది దీనిని అత్యంత సమర్థవంతమైన, పర్యావరణ హితమైన శక్తి సాధనంగా నిలుపుతుంది. జప్‌తేగ్ ప్రాజెక్టుకు సీఎస్ఐఆర్–ఐఐఐఎం అందించిన ప్రోత్సాహం, మార్గ నిర్దేశకత్వం.. యువ ఆవిష్కర్తలను సాధికారులను చేసి, వారి ఆలోచనలను ఆచరణాత్మక, అధునాతన సాంకేతికతలుగా తీర్చిదిద్దడంలో సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# మట్టి మిద్దె కూలి ఇద్దరు మృతి.. ఇద్దరికి తీవ్రగాయాలు



నంద్యాల, మే 6: నంద్యాల జిల్లాలో మంగళవారం మట్టి మిద్దె కూలి ఇద్దరు మృతిచెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ తెలిపిన వివరాల మేరకు.. ఆళ్లగడ్డ తాలూకాలోని పాంపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం తిరుపాల్ అనే వ్యక్తి మట్టిమిద్దె పైకి ఎక్కి కప్పు ఊడదీస్తుండగా ప్రమాదవశాత్తు పైకప్పు మొత్తం కూలిపోయింది. అందులో నలుగురు వ్యక్తులు ఉన్నారు. ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతిచెందిన వారిలో పాంపల్లె గ్రామానికి చెందిన నారాయణ, ఎస్.లింగందిన్నె గ్రామానికి చెందిన యోబులు ఉన్నారు. మరో ఇద్దరు తిరుపాలు, సుబ్బారావుకు తీవ్ర గాయాలయ్యాయి. వీరందరినీ ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఈ సంఘటన జరగటంతో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధువుల రోధనలు చూపరులను కంటతడి పెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి తెలిపారు.

# విద్యుద్ఘాతంతో ఇద్దరు మృతి

కర్నూలు , మే 6: కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో మంగళవారం విషాదం చోటుచేసుకుంది. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పెళ్లికి సంబంధించి టెంట్ వేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ తీగల తగిలి ఇద్దరు యువకులు మృతిచెందారు. మృతి చెందిన వారిలో సునీల్ (30), మహీంద్రా (22) ఉన్నారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఎస్సీ ఈరమ్మ, విజయ్ కుమారుడు సునీల్ (నాని), మహీంద్రాలు వివాహ వేడుకలకు సప్లై సామాన్లను సరఫరా చేస్తారు.

ఈ క్రమంలో గ్రామంలో ఓ వివాహ వేడుకకు టెంటు వేస్తుండగా విద్యుత్ శాక్ కు గురయ్యారు. మరణించిన సునీల్ కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెండవ వ్యక్తి అదే గ్రామానికి చెందిన నాగమ్మ, తిక్కన్న దంపతులకు నలుగురు కుమారులు. అందులో మూడవ కుమారుడు మహేంద్ర (22). ఇతనికి ఇంకా వివాహం కాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే గంటాకు తప్పిన ప్రమాదం



విశాఖపట్నం, మే 6: భీమిలి పరిధిలోని పద్మనాభంలో ఎమ్ఎన్ఎమ్ఈ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నేతలు హాజరయ్యారు. దీంతో సందడి వాతావరణ నెలకొంది. శంకుస్థాపన పూర్తయిన తర్వాత జరిగిన పరిణామంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. స్టేజ్ వద్ద జరిగిన హఠాత్ పరిణామంతో టీడీపీ నేతలు కూడా ఉలిక్కిపడ్డారు.

ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఛైర్మన్ శివశంకర్ పాల్గొన్నారు. అంతా కలిసి శంకుస్థాపన పూర్తి చేశారు. కానీ ఇంతలోనే అనుకోని ఘటన చోటు చేసుకుంది. శంకుస్థాపన సమయంలో స్టేజ్ కూలింది. దీంతో స్టేజ్‌పై ఉన్నవాళ్లు భయాందోళనకు గురయ్యారు. శంకుస్థాపన కార్యక్రమం పూర్తయిన అనంతరం నేతలందరూ కూడా ఒకేసారి స్టేజ్ ముందుకు వచ్చేశారు.

అయితే సామర్థ్యానికి మించి నేతలు అంతా స్టేజ్ పైకి వచ్చేయడంతో కుప్పకూలింది. ప్రమాద సమయంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఛైర్మన్ శివశంకర్ స్టేజ్‌పైనే ఉన్నారు. అయితే వీరు ఉన్న ప్రాంతంలో కాకుండా చివరలో స్టేజ్ కూలింది. వెంటనే అప్రమత్తమైన నేతలు అంతా స్టేజ్ నుంచి కిందకు దిగేశారు. టీడీపీ నేతలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ప్రకాశ్ మగ్దుమ్

న్యూఢిల్లీ, మే 6:జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎన్ఎఫ్‌డీసీ) మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ ప్రకాశ్ మగ్దుమ్ ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు.

శ్రీ మగ్దుమ్ 1999 బ్యాచ్‌కి చెందిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి.

ఈ పదవి చేపట్టడానికి ముందు అహ్మదాబాద్‌లోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ)కి అదనపు డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు.

రెండు దశాబ్దాల ఉద్యోగ జీవితంలో పుణెలోని నేషనల్ ఫిలిం ఆర్కైవ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎఫ్ఏఐ)కి డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సమయంలో సినిమాలను భద్రపరచడం, పునరుద్ధరణ తదితర ప్రయత్నాల ద్వారా భారతీయ చలనచిత్ర వారసత్వాన్ని పరిరక్షించడంలో కీలకంగా వ్యవహరించారు.

ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ)కు రిజిస్ట్రార్‌గా సేవలు అందించారు. అలాగే తిరువనంతపురంలో రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధిగా సైతం పనిచేశారు.



# 35 కి పైగా దేశాల నుండి 130 కి పైగా విదేశీ ప్రతినిధులు



న్యూఢిల్లీ, మే 6:"భారత్ టెలికాం కేవలం ఒక సమావేశం కాదు – ఇది ఆవిష్కరణ, సహకారం మరియు సమ్మిళిత వృద్ధి ద్వారా ప్రపంచ కనెక్టివిటీ యొక్క భవిష్యత్తును రూపొందించాలనే భారతదేశం యొక్క ఉద్దేశ్యానికి ఒక ప్రకటన" అని ఈశాన్య ప్రాంత కమ్యూనికేషన్లు మరియు అభివృద్ధి మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా ఈరోజు న్యూఢిల్లీలో భారత్ టెలికాం 2025 ను ప్రారంభిస్తూ అన్నారు. "ఆలోచనలు, ఆవిష్కరణలు మరియు ఉద్దేశం సామరస్యంగా కలిసి వచ్చినప్పుడు, అవి గందరగోళాన్ని కాదు, సింఫొనీని సృష్టిస్తాయి – మరియు భారత్ టెలికాం ప్రపంచ సహకారం మరియు అవకాశాల సింఫొనీ.''టెలికాం పరికరాలు మరియు సేవల ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్ , టెలికమ్యూనికేషన్ల శాఖ సహకార ంతో నిర్వహించిన భారత్ టెలికాం 2025, టెలికాం తయారీ, సేవలు మరియు ఎగుమతులకు ప్రపంచ కేంద్రంగా మారాలనే భారతదేశ దార్శనికతలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ కార్యక్రమాన్ని కమ్యూనికేషన్ల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, పరిశ్రమ నాయకులు, విదేశీ ప్రతినిధులు మరియు టెలికాం విలువ గొలుసులోని ఆవిష్కర్తల సమక్షంలో ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే భారత్ టెలికాం 2025, వాటాదారులకు ఇంటరాక్టివ్ ప్లాట్‌ఫామ్‌ను అందించడమే కాకుండా, ప్రత్యేకమైన అంతర్జాతీయ వ్యాపార ప్రదర్శనను కూడా ప్రదర్శిస్తుంది.

తన ప్రారంభ వ్యాఖ్యలలో, ప్రగతిశీల సంస్కరణలు మరియు ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహకాల మద్దతుతో టెలికాం ఎగుమతిదారుగా మరియు ఆవిష్కరణల కేంద్రంగా భారతదేశం యొక్క పెరుగుతున్న పాత్రను మంత్రి సింధియా మరింతగా హైలైట్ చేశారు. "మేము గ్రామాలను అనుసంధానించడం మాత్రమే కాదు; మేము భవిష్యత్తులను అనుసంధానిస్తున్నాము. మనం పెంచే ప్రతి టవర్, మనం ప్రసారం చేసే ప్రతి బైట్, 1.4 బిలియన్ ప్రజలను అవకాశానికి దగ్గర చేస్తుంది" అని మంత్రి సింధియా నొక్కి చెప్పారు. "భారతదేశాన్ని డిజిటల్ అనుచరుడి నుండి ప్రపంచ డిజిటల్ నాయకుడిగా మార్చింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధైర్యమైన దృక్పథం మరియు అచంచలమైన సంకల్పం – ఆకాంక్షలను మౌలిక సదుపాయాలుగా మరియు విధానాన్ని పురోగతిగా మార్చింది" అని ఆయన హైలైట్ చేశారు.

"కేవలం 22 నెలల్లో, మేము మా 99% గ్రామాలను 5జి తో అనుసంధానించాము మరియు మా జనాభాలో 82% మందిని నెట్‌వర్క్‌లోకి తీసుకువచ్చాము, 470,000 టవర్లను మోహరించాము – ఇది పరిణామం కాదు; ఇది టెలికాం విప్లవం" అని శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా హైలైట్ చేశారు. "భారతదేశం అంతటా మేము నిర్మించిన ఈ డిజిటల్ హైవే కేవలం కమ్యూనికేషన్ గురించి కాదు – ఇది మౌలిక సదుపాయాల మౌలిక సదుపాయాలు, 1.4 బిలియన్ పౌరులకు ఆరోగ్య సంరక్షణ, విద్య, పాలన మరియు ఆర్థిక అవకాశాలను పొందేలా సాధికారత కల్పిస్తుంది" అని ఆయన ఎత్తి చూపారు.

ప్రపంచ డిజిటల్ పవర్‌హౌస్‌గా భారతదేశం యొక్క అసాధారణ పెరుగుదలను మంత్రి నొక్కిచెప్పారు, దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వం కారణమని అన్నారు. భారతదేశం 4జి మరియు 5జి వంటి రంగాలలో ప్రపంచాన్ని చేరుకోవడమే కాకుండా, ఇప్పుడు ఈ రంగంలో ముందంజలో ఉందని, విస్తృత సంస్కరణలు మరియు సాంకేతిక ఆవిష్కరణలు దేశ పథాన్ని రూపొందిస్తున్నాయని ఆయన ఎత్తి చూపారు. భారతదేశ టెలికాం రంగం ఒక పరివర్తన శక్తిగా పోషించే పాత్రను శ్రీ సింధియా నొక్కిచెప్పారు మరియు 1990లలో ఖరీదైన, పరిమిత మొబైల్ యాక్సెస్ నుండి ఇప్పుడు ప్రపంచంలో రెండవ అతిపెద్ద టెలికాం మార్కెట్ మరియు చౌకైన డేటా ప్రొవైడర్‌గా మారడానికి దేశం యొక్క పరిణామాన్ని వివరించారు.

ఈ సమావేశంలో కమ్యూనికేషన్ల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, "ఒక దేశం ప్రయాణంలో ప్రపంచ సంభాషణల్లో పాల్గొనడమే కాకుండా దాని మార్గాన్ని నిర్వచించే క్షణాలు ఉంటాయి. నేడు, భారతదేశం మార్కెట్ లేదా వినియోగదారుగా మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయి టెలికాం పరిష్కారాల సృష్టికర్త, భాగస్వామి మరియు విశ్వసనీయ ప్రొవైడర్‌గా సిద్ధంగా ఉంది. చరిత్రాత్మక మేడ్-ఫర్-ఇండియా నుండి మేడ్-బై-ఇండియాకు కథనం మారింది."

భారతదేశం ప్రపంచ టెలికాం రంగంలో కీలకమైన పరివర్తనకు గురవుతోందని, వినియోగదారు నుండి టెక్నాలజీ సృష్టికర్తగా పరిణామం చెందుతోందని డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ నొక్కిచెప్పారు. ఈ పురోగతి దశాబ్దం క్రితం ప్రారంభించబడిన డిజిటల్ ఇండియా చొరవ ద్వారా నడపబడిందని మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకు ఆలోచించే ప్రభుత్వ విధానాల మద్దతుతో ఉందని ఆయన హైలైట్ చేశారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక పథకం, ప్రగతిశీల స్పెక్ట్రమ్ నిర్వహణ మరియు టెలికాం టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ వంటి చొరవలను ఉదహరిస్తూ, దేశీయ తయారీ, ఎగుమతులు మరియు ఆవిష్కరణలలో భారతదేశం యొక్క నాటకీయ పెరుగుదలను ఆయన ఎత్తి చూపారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచ సరఫరా గొలుసులలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, ప్రపంచంలోని 15% ఐఫోన్‌లను ఉత్పత్తి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ సార్వభౌమత్వాన్ని బలోపేతం చేయడానికి 6జి నాయకత్వం, ఉపగ్రహ బ్రాడ్‌బ్యాండ్ విస్తరణ మరియు క్వాంటం కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లపై దేశం యొక్క భవిష్యత్తు దృష్టిని వివరిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## భూసార పరీక్షలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - ఏవో కవిత

వరంగల్, మే 6:భూసార పరీక్షలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వేలేరు మండల వ్యవసాయ అధికారి కవిత అన్నారు. మంగళవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ? అన్నదాత అభ్యుదయం కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శాలపల్లి గ్రామంలో నిర్వహించారు.

యూరియా వాడటం, సాగు ఖర్చుని తగ్గించుకోవటం, అవసరం మేరకు రసాయన ఎరువుల వినియోగం, నీటి వినియోగం, పంటల మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా గొలపల్లిలో పండించే వివిధ పంటలతో సస్యరక్షణ పద్ధతులు, రైతులు అడిగిన అనేక సమస్యలకు పరిష్కారం సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, శాలపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు..

ఆదిలాబాద్, మే 6: తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను మంగళవారం పట్టుకున్నట్లు కౌటాల సీఐ మొత్తం రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5వ తేదీన చింతలమానపల్లి మండలం రన్నవెల్లి ఎత్తిపోతల పథకంలో గల విద్యుత్ మోటార్ల నుండి రాగి తీగను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించుకు వెళ్లినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్న సమయంలో మంగళవారం ఉదయం ఐదుగురు దొంగల ముఠా పట్టుబడిన తెలిపారు. సోమవారం ఎత్తిపోతల పథకంలోని రాగి తీగను దొంగిలించి తీసుకెళ్లగా తిరిగి మంగళవారం కూడా అందులోని రాగి తీగను దొంగిలించేందుకు మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాకు చెందిన ఐదుగురు సభ్యుల ముఠా వచ్చింది.

అప్పటికే అక్కడ కాపలాగా ఉన్న వాచ్‌మెన్ పోచయ్య అతనితో పాటు ఉన్న నలుగురు కలిసి ఈ ముఠాను పట్టుకోగా అందులో నుండి ముగ్గురు పారిపోయినట్లు ఆయన తెలిపారు.

# మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ సరఫరాపై సమీక్ష



ఖమ్మం, మే 6:మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరాపై విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ ఆఫీసు నందు ఖమ్మం సర్కిల్ ఎస్ఈ శ్రీనివాసచారి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు పట్టణంలో భూగర్భ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా చేయుటకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు.

ఆత్కూర్ రింగ్ రోడ్డు నుండి మధిర పట్టణంలోని నందిగామ బైపాస్ రోడ్డు వరకు, ఆర్వీ కాంప్లెక్స్ నుండి బస్టాండ్ వరకు భూగర్భ కేబుల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పట్టణ ప్రజలకు విద్యుత్ అంతరాయాలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని సిబ్బందికి సూచించారు.

రెండు రోజుల్లో సమగ్ర సర్వే నిర్వహించి టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీకి తగు ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎస్ఈ తెలిపారు.

ఈ సమావేశంలో విద్యుత్ శాఖ వైరా డివిజన్ డీఈ శ్రీనివాసరావు, కన్‌స్ట్రక్షన్ డీఈ హీరాలాల్, ఆర్ అండ్ బీ డీఈ శంకరరావు, మున్సిపల్ డీఈ నరేశ్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీఈలు అనురాధ, నాగమల్లేశ్వరరావు మధిర పట్టణ ఏఈ అనిల్ కుమార్ తోపాటు డీపీఆర్ తయారు చేసే ఏజెన్సీ ప్రతినిధి భరత్ భూషణ్ పాల్గొన్నారు.

# మాందాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



హైదరాబాద్, మే 6:గ్రామాల అభివృద్ధిదే షబ్బీర్ అలీ లక్ష్యం అన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుతారి రమేష్ అన్నారు. మంగళవారం బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ కృషితో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్‌జీఈఎస్ నిధులు 15 లక్షలు రూపాయలు మంజూరు చేసినందుకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..మండల కేంద్రతో పాటు మందాపూర్, జనగామ, యడారంచ, తుజాల్ పూర్ తదితర గ్రామాల్లో సీసీ రోడ్డు పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, జిల్లా నాయకులు భూమా గౌడ్, మండల యువజన అధ్యక్షులు మహేష్ కుమార్, మాదాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతకుంట రాకేష్ రెడ్డి, రోడ్డ రాజు, శ్రీనివాన్ గౌడ్, నరసింహులు, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నరేందర్, బాబు, పాల్గొన్నారు.

# దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ పార్టీ దివాళ

**–నైతిక బాధ్యత వహించి రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలి**
**–తెలంగాణ ఆత్మస్థైర్యం దెబ్బతినేలా రేవంత్ వ్యాఖ్యలు చేశారు**
**–ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రము**
**–మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారు**
**–మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైర్**

హైదరాబాద్ మే 6 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: తెలంగాణ దివాళా తసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైరయ్యారు. తెలంగాణను దివాలా తీసిన రాష్ట్రమని సిఎం రేవంత్ రెడ్డి అనడం సరికాదని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ఆత్మస్థైర్యం దెబ్బతినేలా రేవంత్ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. ఆయన నాంపల్లిలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ.. దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ దివాళ తీసిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తాను సిఎం అని మర్చిపోయి మాట్లాడుతున్నారని ఈటల విమర్శించారు. నెలకు దాదాపు రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తుంటే.. దివాళ తీసిందని ఎలా అంటారని మండిపడ్డారు.



తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమని ఆయన అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. హామీలు ఇచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు శనిలా దాపురించిందని విమర్శించారు. రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా యాలని, లేదా నైతిక బాధ్యత వహించి ఉద్యోగుల డిఎ ఇవ్వాలని చెప్పారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని తెలియజేశారు. 2014 లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ. 29 వేల కోట్లు అని తెలిపారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు అని, ఇప్పటివరకు రేవంత్ సర్కార్ చేసిన అప్పు రూ. లక్షా 30 వేల కోట్లు అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాగా, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు సిద్ధమవుతున్న క్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ దివాళా తీసిందని.. బయట ఒక్క రూపాయి అప్పు పుట్టడం లేదన్నారు. తెలంగాణ ప్రతినిధులను దొంగలు చూసినట్లు చూస్తున్నారని.. తనను కోసినా ఒక్క రూపాయి కూడా ఎక్కువ రాదన్నారు. వచ్చే ఆధాయం మొత్తం ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, పింఛన్లకే సరిపోతుందని తేల్చి చెప్పారు.

అయితే, సిఎం మాటలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.

# తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కొత్త రాగం

**–పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకున్న కవిత**
**–మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయి**
**–పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

హైదరాబాద్ మే 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కవిత కొత్త రాగం తీసుకున్నదని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీ భవన లో మెడియా సమావేశం లో మాట్లాడుతూ అధికారం పోయాక చాలా పెద్ద మాటలు మాట్లాడుతుంది అధికారంలో ఉండగా గుర్తుకు రాని మాటలు ఇప్పుడు మాట్లాడుతుంది . మీ నాయన సీఎం గా ఉన్నప్పుడు సామాజిక తెలంగాణ గుర్తుకు రాలేదా అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకు వచ్చిందా.. అని ప్రశ్నించారు.

ఇప్పటికే తెలంగాణ లో రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో..సామాజిక ప్రజా పరిపాలన కొనసాగుతుంది. . స్వేచ్ఛగా గొంతు విప్పి మాట్లాడే స్వేచ్ఛ కాంగ్రెస్ ఇచ్చింది ఆ స్వేచ్ఛ లోనే నీ గొంతు కూడా మాట్లాడుతుంది . కొత్త కొత్త రాగాలు ఎంచుకుని ..నటించడం కవిత మీ కుటుంబానికి సాధ్యం మీ నాయనది నటన పాలన...కాంగ్రెస్ ది ప్రజా పాలన ఇందిరా పార్క్ లో కూర్చొని మాట్లాడుతున్నారు అంటే అది కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛ నే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్వేచ్ఛ కోరుకున్నారు తెలంగాణ ప్రజలు అందుకే కాంగ్రెస్ స్వేచ్ఛ ఇచ్చింది ఇందిరా పార్క్ కాదు...జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేసే స్వేచ్ఛ ఇచ్చింది ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ ఇచ్చినం ప్రజా పాలన కోరుకున్నారు.. అదీ ఇచ్చాం సామాజిక తెలంగాణ కోరుకుంది... రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కుల గణన చేసింది ప్రభుత్వం బి ఆర్ ఎస్ పాలన యాక్టింగ్.. కాంగ్రెస్ పాలన రియాల్టీ లో ఉంది బి ఆర్ ఎస్ పాలనకీ..కాంగ్రెస్ పాలనకు తేడా ఉందికొత్త సిలబస్ తో మోసానికి ప్రణాళిక లెక్క కవిత ప్లాన్ కనపడింది తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ నీ నమ్మే పరిస్థితిలో లేరు సీఎం రేవంత్..పదేళ్లు పరిపాలన ఇస్తారు అని అన్నట్టు ప్రజలు ఇస్తారు కాంగ్రెస్ కార్యకర్తలకు విశ్వాసం ఉందిస్వేచ్ఛ ఉండాలంటే కాంగ్రెస్ ఉండాలి అని అనుకుంటారు బి ఆర్ ఎస్ నీ అధికారంలోకి తెచ్చుకుని బందీ గా ఉండాలని కోరుకోరు కాంగ్రెస్ నీ ప్రజలు నమ్మారు..నమ్ముతూనే ఉంటారు కవిత చెప్పకనే చెప్పింది..పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకుందికవిత మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయన్నారు.



# 15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పు

## – గాలి జనార్దన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు



హైదరాబాద్ మే 6 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: 15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో గాలి జనార్ధన్‌రెడ్డి సహా ఐదుగురిని దోషులుగా తేల్చింది. ఎ1గా బివి శ్రీనివాసరెడ్డి, ఎ2గా గాలి జనార్ధన్‌రెడ్డిలను, ఎ3గా విడి రాజగోపాల్‌ను, ఎ4గా ఓఎంసి కంపెనీని, ఎ7గా మెఫజ్ అలీఖాన్‌ను దోషులుగా నిర్ధారించింది.

ఈ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి సహా మిగితా వారికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. 2022లోనే ఎ6గా ఉన్న శ్రీలక్ష్మిని ఈ కేసులో నుంచి హైకోర్టు డిశ్చారి చేసిన విషయం తెలిసిందే.

తాజాగా ఈ కేసులో ఎ9గా ఉన్న సబితా ఇంద్రరెడ్డిని నిర్ధోషిగా తేల్చింది.

2004-2009 మధ్య గనుల మంత్రిగా సబిత పని చేశారు. ఇప్పటికే ఈ కేసులో ఎ5గా ఉన్న లింగారెడ్డి మృతి చెందారు. ఎ8 విశ్రాంత ఐఏఎస్ కృపానందంను కూడా నిర్ధోషిగా కోర్టు తేల్చింది.ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది.

2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి, గాలి జనార్దన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చింది.
ఎ

మొత్తంగా ఈ కేసులో 9 మందిని నిందితులుగా చేర్చింది. ఏ1గా బీవీ శ్రీనివాసరెడ్డి, ఏ2గా గాలి జనార్దన్ రెడ్డి, ఏ3గా గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ మైనింగ్ కంపెనీ, ఏ5గా లింగారెడ్డి, ఏ6 ఐఏఎస్ శ్రీలక్ష్మి, ఏ7గా మెఫజ్ అలీఖాన్, ఏ8గా మాజీ ఐఏఎస్ కృపానందం, ఏ9గా సబితా ఇంద్రారెడ్డి పేర్లను చేర్చింది. ఈ కేసులో భాగంగా నాంపల్లి సీబీఐ కోర్టు 219 మంది సాక్షులను విచారించింది. 3400 పత్రాలను పరిశీలించింది.

# కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరికి కృషి చేయాలి : డాక్టర్ పూర్ణచందర్ రెడ్డి



హైదరాబాద్, మే 6: సమాజంలో ప్రతి ఒక్కరూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని ప్రముఖ చాతి వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచంద్ రెడ్డి అన్నారు. ప్రపంచ అస్తమా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మెడికవర్ దవాఖాన వరంగల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పూర్ణచంద్ రెడ్డి మాట్లాడుతూ మానవునిలో ఊపిరితిత్తుల ఆరోగ్యం ఎంతో కీలకం అన్నారు.

పొగతాగే అలవాట్లను నివారించుకోవాలని సూచించారు. ఆస్తమా నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి శుభ్రమైన వాతావరణం, సరైన ఆహారం, వ్యాయామం అవసరమని ఆయన తెలిపారు. ప్రజల్లో ఊపిరితిత్తుల ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సునీల్, డాక్టర్ అరుణ్, సెంటర్ హెడ్ నమ్రత, మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, దవాఖాన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

